01ATP10_01ATP10.qxd 10-06-2023 PM 10:35 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 11 జూన్ 2023 పేజీలు : 04


# ఇంటింటికీ అందని రేషన్..!





- రెండున్నరేళ్ళు కావస్తున్నా సక్రమంగా అమలుకాని పథకం
- వాహనాలు రాక రేషన్ అందక ఇబ్బందులు పడుతున్న లబ్దిదారులు
- ఇంటికి కాకుండా నడివీధిలో వాహనం నిలుపుతున్నారని అసహనం
- నెట్‌వర్క్ సమస్యతో ఇ-పాస్ యంత్రాలు పనిచేయక సమస్యలు
- 22,615 కార్డులకు కేవలం 13 యండీయూ వాహనాలు మాత్రమే
- ఇంటింటికీ రేషన్ పంపిణీపై నిత్యం అధికారులకు ఫిర్యాదులు

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇంటింటికీ రేషన్ పంపిణీ పథకం అభాసుపాలవుతోంది. పథకాన్ని గత 2021లో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించగా దాదాపు రెండున్నరేళ్ళు కావస్తున్నా పథకం నేటికీ సక్రమంగా అమలు కావడంలేదు. లక్షలాది రూపాయలు విలువ చేసే యండీయూ (మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) వాహనాలు కేవలం అలంకార ప్రాయంగా మారుతున్నాయి. రేషన్ కార్డులకు తగ్గట్టుగా వాహనాలను ప్రభుత్వం సమకూర్చకపోగా అరకొరవున్న వాహనాలు రాక రేషన్ అందక పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మా గ్రామానికి, వార్డుకు రెండు, మూడు నెలలైనా వాహనం రావడంలేదని రేషన్‌కార్డుల లబ్దిదారులు ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో వినతిపత్రాలు అందించడం, ఆందోళనలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది.

**వివరాల్లోకి వెళితే...**

ఉరవకొండ మండలంలో 22,615 రేషన్‌కార్డులు ఉండగా 64 ఎఫ్‌పీ షాపుల పరిధిలో కేవలం 13 యండీయూ వాహనాలు మాత్రమే ఉన్నాయి. పట్టణంలోని 24 ఎఫ్‌పీ షాపులకు 6, గ్రామీణ ప్రాంతాల్లోని 40 ఎఫ్‌పీ షాపులకు 7 యండీయూ వాహనాలు కేటాయించారు. నిబంధనల మేరకు యండీయూ వాహనం ప్రతినెలా 1వ తేదీ నుండి 17వ తేదీ వరకు వారికి కేటాయించిన ఎఫ్‌పీ షాపుల పరిధిలోని రేషన్‌కార్డుల లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి రేషన్‌ను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం యండీయూ ఆపరేటర్‌కు ప్రభుత్వం నెలకు 18,000 రూపాయల వేతనం అందిస్తోంది. అయితే అరకొరగా వున్న వాహనాలతో సరైన పర్యవేక్షణ కరువై ఇంటింటికీ రేషన్ పంపిణీ చేయడం కేవలం ప్రభుత్వ ప్రకటనలకే పరిమితమైంది. అప్పుడప్పుడు చుట్టపుచూపుగా వచ్చే వాహనం ఎక్కడో నడివీధిలో నిలిపివేస్తుండగా లబ్దిదారులందరూ అక్కడికే వచ్చి గంటల తరబడి క్యూలో నిల్చొని రేషన్ సరుకులు తీసుకోవాల్సి వస్తోంది. వాహనం దగ్గరకు వెళితే నెట్‌వర్క్ సమస్యలేకపోతే ఒక లబ్దిదారుని వేలిముద్రలను ఇ-పాస్‌లో పొందుపర్చి వారికి బియ్యం ఇతరత్రా నిత్యవసరాలు అందించడానికి 10 నుండి 20 నిమిషాల సమయం పడుతోంది. నెట్‌వర్క్ సమస్య ఉంటే వాహనం వద్ద లబ్దిదారులకు పడిగాపులు తప్పడంలేదు. గతంలో ఎఫ్‌పీ షాపుల వద్దకు వెళ్లి నిర్ణీత తేదీల్లో కచ్చితంగా రేషన్ సరుకులు తీసుకునేవారమని ఇప్పుడు నడివీధుల్లో పనిపాట వదిలేసి గంటల తరబడి వాహనం రాకకోసం, ఆపై వేలిముద్రలు వేయడం కోసం వేచి ఉండాల్సి వస్తోందని లబ్దిదారులు వాపోతున్నారు. వాహనం ఒక నెల వస్తే ఒక నెల సరిగ్గా రాదని తాము ఎఫ్‌పీ షాపులకు వెళ్లి అడిగితే మేము సరుకులు యండీయూ వాహనంకు ఇవ్వడం వరకే తమ బాధ్యతని అది వచ్చేది లేనిది తమకు సంబంధంలేదని చెబుతున్నారని వాపోతున్నారు. పైగా అనేక యండీయూ వాహనాల్లో కేవలం బియ్యం మాత్రమే వేస్తున్నారని చక్కెర, కందిపప్పుతోపాటు ఇటీవల ప్రవేశ పెట్టిన జొన్నలు, రాగులు ఇవ్వడంలేదని అంటున్నారు. ప్రభుత్వం తమకు ఉచితంగా అందిస్తున్న బియ్యం కూడా దక్కకుండా పోతోందని మండిపడుతున్నారు. క్రమం తప్పకుండా రాని యండీయూ ఆపరేటర్లను ఇదేమని ప్రశ్నిస్తే కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని పలువురు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సీఎస్‌డీటీ ఏమన్నారంటే..**

ఈ విషయం స్థానిక సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబును 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆయన స్పందించారు. యండీయూ వాహనాలు కచ్చితంగా ప్రతినెలా ప్రతి రేషన్‌కార్డు లబ్దిదారునికి రేషన్ సరుకులు ఇంటింటికే అందించాల్సి ఉంటుందన్నారు. రేషన్ పంపిణీలో సమస్యలున్నమాట వాస్తవమని వాటిని పరిష్కరించడానికి పటిష్ట చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రస్తుతం యండీయూ వాహనాల ద్వారా ఒక యూనిట్‌కు 5కేజీల వంతున ఉచితంగా బియ్యం, కార్డుకు అరకేజీ చక్కెర, కేజీ కందిబేడలు అందిస్తున్నామన్నారు.







# ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

**బెలుగుప్ప, జూన్ 10 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కెజిబివి, ఆరోగ్య కేంద్రాలు అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తనిఖీనిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 12వ తేది పాఠశాలలో తెరిచే స్కూల్స్‌కు పుస్తకాలు పంపిణీ చేశారా లేదా అని మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కెజిబివిని పాఠశాలను పరిశీలించి గదులలో ఉండే చెత్తా చెదారాన్ని త్వరగా శుభ్రం చేయాలని, వచ్చే పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని సైతం అందజేయాలని మండల తహశీల్దారులకు ఆదేశించారు. అందులోభాగంగా బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ నిర్వహించి ఒకరు లేక ఇద్దరు ఆడ పిల్లలు కలిగి ఉన్న వారి జాబితాను అడిగి తెలుసుకున్నారు. అటువంటి వారికి ఆడ పిల్లల ప్రాముఖ్యతను గురించి చేపడుతున్న కార్యక్రమాలను ఆరా తీశారు. ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి ఆడ పిల్ల ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. ఐదు సంవత్సరాలలోపు చిన్న పిల్లల్లో కనిపించే అతిసార వ్యాధిమీద జరగబోయే కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల నిర్వహణకు, ఆసుపత్రుల్లో కాన్పులు, గర్భవతుల నమోదు కార్యక్రమం చేసుకోవాలని, బాలింతల సంరక్షణను చూసుకోవాలని తెలిపారు. బెలుగుప్ప మండలంలో అసంక్రమిత వ్యాధుల సర్వేలో జిల్లాలోని బెలుగుప్ప మండలం వెనుకబడిందని త్వరగా నిర్ధేశించిన లక్ష్యాలను క్షేత్రస్థాయి సిబ్బందితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నర్సాపురం గ్రామంలో సబ్ సెంటర్ బాగోలేదని, మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌కు తెలిపారు. వచ్చిన రోగులకు దేవాలయం ఆవరణంలో వ్యాధి నిరోధక టీకాలు వేస్తుంటే సబ్ సెంటర్ సరిగా లేదని వెంటనే డిఎం అండ్ హెచ్ఓ అధికారికి త్వరలో సబ్ సెంటర్‌కు చేయాల్సిన ఖర్చులను జమా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిఎం అండ్ హెచ్ఓ విరబ్బాయి, అసిస్టెంట్ డిఎం అండ్ హెచ్ఓ యుగంధర్, నారాయణస్వామి, సుజాత, మండల వైద్యాధికారి డా.కార్తిక్‌రెడ్డి, డా.ప్రియాంక, శ్రీరంగపురం వైద్యాధికారి లోకేష్, ఎంఈఓ మల్లారెడ్డి, తహశీల్దారు మహ్మద్ హుస్సేన్‌పీరా, ఇంజినీర్ సుధాకర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసే చెట్టుకే రాతి దెబ్బలు..

- నిస్వార్థంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం.. - వాలెంటీర్ వ్యవస్థనే నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు
- గతంలో జన్మభూమి కమిటీలతో ప్రజాధనం దోపిడి - రూ.25 కోట్లతో రుద్రంపేట, రూ.16 కోట్లతో రూరల్ పంచాయితీల అభివృద్ది
- రానున్న మూడు మాసాల్లో రుద్రం పేట బ్రిడ్జి నిర్మాణంతోపాటు రోడ్డు పనులు పూర్తి - రూ.75 కోట్లతో రూరల్ పంచాయితీలకు పిఏబిఆర్ జలాలు
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ - రుద్రం పేట పంచాయితీలో రెండు సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్ల ప్రారంభం





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో**

కాసే చెట్టుకే రాతి దెబ్బలు అన్నట్టుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల మత పార్టీలకు అతీతంగా నిస్వార్థంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విషం కక్కుతున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. శనివారం రద్రం పేట పంచాయితీలో నూతన సచివాలయ, వెల్‌నెస్ సెంటర్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. అనంతరం వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రభుత్వ ఫలాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యుల ముసుగులో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడి చేశారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సచివాలయ, వాలెంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే పరిపాలన తీసుకొచ్చారని గుర్తు చేశారు. నగరానికి ధీటుగా అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నాలుగు పంచాయితీలను అభివృద్ది చేశామన్నారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ఒక్క రుద్రం పేట పంచాయితీలో రూ.25 కోట్లు ఖర్చు చేశామన్నారు. అంతేకాకుండా రూ.16 కోట్లతో రూరల్ పంచాయితీ ఖర్చు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పద్మావతి, ఉదయ శంకర్, ఆశాభీ, ఎంపిపి వరలక్ష్మి, ఎంపిటిసిలు నారాయణమ్మ, ఓంప్రకాష్‌రెడ్డి, మహబూబ్‌బి, ఆశాజ్యోతి, వైస్ సర్పంచు సుమిత్ర, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, స్థానిక నాయకులు కృష్ణవేణి, చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఆదినారాయణ, సాధిక్, సుధాకర్‌రెడ్డి, తిరుపతినాయుడు, గోవింద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఆదినారాయణ, సాధిక్, సుధాకర్‌రెడ్డి, తిరుపతినాయుడు, గోవింద్‌రెడ్డి, చంద్రశేఖర్, హుస్సేన్, బంగి సుదర్శన్, గంగాధర్, మూర్తి, అక్కులప్ప, పద్మావతి, విజయ్, ఎంపిడిఓ పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శిలు నరసింహారెడ్డి, అశోక్, ముత్యాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

# రూ. 652.8కోట్ల పనులకు ఎంఎల్ఏ భూమిపూజ

- గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ పనులు త్వరలో ప్రారంభం



భూమిపూజ చేస్తున్న ఎంఎల్‌ఏ, ఎంపి తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త**

మండలంలో రూ. 652.8కోట్లతో చేపట్టనున్న జాతీయ రహదారి విస్తరణ పనులకు ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూమిపూజ చేశారు. శనివారం మండలంలోని రామాపురం, దంపెట్ల సమీపాన వున్న చిత్రావతి నది వద్ద రూ. 652.8కోట్లతో చేపట్టిన నాలుగులైన్ల రహదారి నిర్మాణం, చిత్రావతి నదిపై క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎంపి గోరంట్ల మాధవ్‌తో కలసి ఎంఎల్‌ఏ భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ బత్తలపల్లి నుండి ముదిగుబ్బ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, చిత్రావతి నదిపై క్రాసింగ్ బ్రిడ్జ్ పనులను ఎస్‌డి ఇన్‌ఫ్రా కంపెనీ టెండర్ దక్కించుకుందన్నారు. ఈ పనులను కంపెనీ వేగవంతంగా చేయాలని, ప్రభుత్వ, ప్రజల నుండి ఏవైనా సమస్యలు రాకుండా తన వంతు సహకారం అందిస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డిల్లీ వెళ్లిన ప్రతిసారి రాష్ట్రాభివృద్ధితో పాటు జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలసి నిధులు తీసుకువస్తున్నారన్నారు. రాష్ట్రంలో మెరుగైన రవాణా సౌకర్యం కోసం రూ. 23వేల కోట్లు జాతీయ రహదారుల విస్తరణకు నిధులు తీసుకువచ్చారన్నారు. మదిగుబ్బ నుండి కదిరి వరకు నాలుగు లైన్ల రహదారి పనులు పూర్తయితే తిరుపతి వరకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. పుట్టపర్తి నుండి ముదిగుబ్బ మండలం సానేవారిపల్లె మీదుగా వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రహదారి పనులకు భూసేకరణ పూర్తికావచ్చిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఎంఎల్‌ఏ అన్నారు. ధర్మవరం పట్టణం మీదుగా చేపట్టే బైపాస్ పనులకు అటంకాలు ఏర్పడుతున్నా పనులు పూర్తి చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి కురుబకార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి బగ్గిరి త్రివేణి వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బయపరెడ్డి, కమతం ఈశ్వరయ్య, గోళ్లపల్లి రామక్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి వెంగళ్‌రెడ్డి, వైకాపా నాయకులు, సర్పంచులు, ఎంపిటిసీ మెంబర్లు, కార్యకర్తలతో పాటు తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎఎస్‌డి ఇన్‌ఫ్రా ఎండి మంజునాథ దేవేంద్రన్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, లైనింగ్ ఇంచార్జ్ జగదీష్‌రెడ్డి, ఏఈ ధనలక్ష్మి, డిఈ రామచంద్రారెడ్డి, ఈఈ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతోనే

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య - ఉరవకొండ నుండి మొదలైన రైతు గర్జన ప్రచార జాత



రైతు గర్జన ప్రచార జాత ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలవల్లే నేడు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని దీని ఫలితంగానే దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు వ్యవసాయం గిట్టుబాటుకాక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య అన్నారు. తుంగభద్ర ఎగువ కాలువను ఆధునికీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, మరొక సమాంతర కాలువ నిర్మాణం, అప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, పంటనష్ట పరిహారం, గిట్టుబాటు ధరలు, పంట రుణాల మాఫీ ప్రకటించాలన్న డిమాండ్లతో సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేపట్టిన రైతు గర్జన ప్రచార జాతను ఉరవకొండలో శనివారం ఉదయం ఆయనతోపాటు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డిలు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవేటు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ 140 కోట్ల మంది ప్రజలకు అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ వివిధ కారణాలతో పంట నష్టపోతే పరిహారం అందించి ఆదుకోవడంలో విఫలమవుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం వాటిని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని ప్రకటించడం శోచనీయమన్నారు. దేశంలో పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తోంది కాని రైతులను విస్మరిస్తోందన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ అధికారంలోకివస్తే 3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలకు పండ్ల తోటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయినా వారికి పరిహారం ఇవ్వలేదని వాపోయారు. తుంగభద్ర జలాశయం నుంచి కేటాయించిన నీరు రాకపోవడంతోవల్ల రైతులకు నష్ట జరుగుతోందని గతంలో కర్నాటకలో అధికారంలోవున్న బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నీటి వాటాను అడ్డుకోవడం జరిగిందన్నారు. 54 టీఎంసీల నీటిని జల చౌర్యం చేశారని ఆరోపించిన రామచంద్రయ్య ఇప్పుడు అక్రమంగా అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మించడంవల్ల రాయలసీమతోపాటు బళ్లారి రైతులకు తీరని నష్టం కలిగించడానికి పూనుకొందన్నారు. ఇది అక్రమ ప్రాజెక్టని తెలిసినా కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి 5,300 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం దారుణమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తీ అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుందని అయితే అక్రమ నిర్మాణాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతమాత్రం స్పందించడం లేదన్నారు. తాను అధికారంలోకి వస్తే హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి 10వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యంగా తీర్చిదిద్దుతామన్న హామీను సీయం జగన్ నిలబెట్టుకోలేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు రైతు గర్జన ప్రచార జాత చేపట్టడం జరిగిందన్నారు. బార్ కౌన్సిల్ మాజీ సభ్యులు ఐదుకల్లు రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినప్పటికీ జిల్లా రైతులకు మాత్రం న్యాయం జరుగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధనకోసం కమ్యూనిస్టు పార్టీలు అలుపెరుగని పోరాటం చేస్తున్నాయన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతున్న జిల్లా రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 55వేల ఎకరాలకు సాగునీటిని అందించే 980 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన సామూహిక బిందు సేద్యం పథకాన్ని నిర్వీర్యం చేశారని వాపోయారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రచార జాత అనంతరం 21న కలెక్టరేట్ ముందు రైతు గర్జన సభ ఉంటుందని రైతులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జాతకు సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, సీపీఐ తాలుకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, రైతు సంఘం జిల్లా నాయకులు గోపాల్, సంగప్ప, నాగరాజు, సీపీఐ నాయకులు మల్లికార్జున, సుల్తాన్, నారాయణమ్మ, హనుమంతు, రమణ, కార్మిక సంఘం నాయకులు చక్రధర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

- మైనార్టీ సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారు - జెయం బాషా




మాట్లాడుతున్న టీడీపీ మైనార్టీ నాయకులు

అనంతపురం అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి చెందిన మైనార్టీ నాయకులు నియోజకవర్గ శాసనసభ్యులు కలసి హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ జగన్ కె సాత్ అంటూ పత్రికా సమావేశంలో మాట్లాడడం జరిగింది. అలాగే అనంత నగర అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగింది. శనివారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి జెయం బాషా అధయక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెఎం బాషా మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాలుగు సంవత్సరాల కాలం పూర్తయింది. ముస్లిం మైనార్టీలకు ఏవైతే హామీలు ఇచ్చారో అవన్నీ తుంగలోకి తొక్కారని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏవైతే మైనార్టీలకు సంక్షేమ పతకాలు అందేవో దుల్హాన్ పథకం రంజాన్ తోఫా ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు పథకాలు అమలు చేశారు. అలాగే మసీదు మరమ్మత్తులకు హాజ్ హౌస్‌ల కొరకు నిధులను కేటాయించారు. ఇవాళ ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ యావత్ ఆంధ్ర రాష్ట్ర ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీసింది ఇది గుర్తించక వైఎస్ఆర్‌సిపిలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీ సోదరులు జగన్ వెంట మైనార్టీలు అని చెప్పడం చాలా సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెయం బాషా జిల్లా మీడియా కో ఆర్డినేటర్ షేక్ ఖలందర్ రుద్రం పేట పంచాయితీ అధ్యక్షుడు ఎస్ఎం బాషా నగర కార్యదర్శి డి.మహబూబ్ బాషా ఎస్.జాఫర్‌సాదిక్, మైనార్టీ నాయకులు షౌకత్‌ఖాన్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు 10 రోజులు పాటు పొడిగించాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఇ.కుల్లాయిస్వామి, జి.చిరంజీవి మాట్లాడుతూ.. ఎండ తీవ్రత అధజకంగా ఉండడం వల్ల విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వేసవి సెలవులు 10 రోజులపాటు పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెల వచ్చిన ఎండ తీవ్రతలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఇదిలా ఉండగా గత విద్యా సంవత్సరం ఏప్రిల్ 24 నుండే సెలవులు ప్రకటించాల్సి ఉండగా ఏప్రిల్ 30 వరకు పాఠశాలను కొనసాగించారు. అదే విధంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రత తీవ్ర స్థాయికి చేరుకుంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే 10 రోజులు వేసవి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నామన్నారు. పాఠశాలలు ప్రారంభించవచ్చు. అనేక మంది వద్యార్థులు వేసవి సెలవులలో అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు. దాని దృష్టిలో పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా పాఠశాల ప్రారంభమైనటికీ విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్ నగర నాయకులు వంశీ సమీర్ జగదీష్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

- ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మార్పిఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య కో కన్వీనర్‌లింగ, రాష్ట్ర కన్వీనర్ తిరుపాల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జులై 7వ తేది విజయవాడలోని జింకాన గ్రౌండ్స్‌లో మాదిగల జనజాగృతి సభ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా 1994 నుంచి 2009 వరకు ఎమ్మార్పిఎస్ అడుగడుగునా అండగా ఉండి ఉద్యమంలో మమేకమైన ప్రగతి శీల ప్రజాస్వామ్య, రాజకీయ సామాజిక శక్తులు నేడు మనవెంట నడవలేక పోవడానికి గల కారణాలను మనం ఒక్కసారి విశ్లేషించుకోవాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాల్లో ఉద్యమానికి మద్దతు కూడగట్టడానికి ముందుకు నడవాలని ఆయన పేర్కొన్నారు. గడిచిన 29 ఏళ్లలో మాదిగలు అన్ని రాజకీయ పార్టీలను నమ్మి మోసపోవడం ఆనవాయితీగా మారింది. మరి ఈసారైనా మాదిగ చైతన్యం నేడు పురోగమనంలో ఉందా.. తిరోగమనంలో ఉదా అన్నది చర్చించు కోవాల్సిన అవసరం ఉందని, కావున జులై 7న జరిగే 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు పెద్దఎత్తున ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై మన బలాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చపిద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జయప్రకాష్, శింగనమల నియోజకవర్గ పాండురంగ, మంలడ కన్వీనర్ భానుప్రకాష్, లక్ష్మణ్ణ, ఓబులేసు, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న బాలయ్య అభిమానులు

గార్లదిన్నె, జూన్ 10 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు 63వ పుట్టిన రోజు వేడుకలను గుత్తా హరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్యబాబు అభిమానులు మాట్లాడుతూ.. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపును సుస్థిర స్థానం సంపాదించుకునే రాష్ట్ర రాజకీయాలలో హిందూపురం శాసన సభ్యులుగా కొనసాగుతూ నిరంతరం తన అభిమానులు ఎక్కడ పలకరించిన ఆప్యాయతతో దగ్గరకు తీసుకుని వారి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకుని ఆయు రారోగ్యాలతో ఉండాలంటూ చిరునవ్వులతో పలకరిస్తారు అని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రవీణ్‌కుమార్‌గౌడ్‌ను అభినందించిన నారాచంద్రబాబునాయుడు

గార్లదిన్నె, జూన్ 10 ప్రభాతవార్త



ప్రవీణ్‌కుమార్‌గౌడ్‌ను అభినందించిన నారాచంద్రబాబునాయుడు

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ఐటిడిపి సభ్యులు ప్రశంసిస్తూ సోషల్ మీడియా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శింగనమల, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు ఐ టిడిపి పార్ల మెంట్ అధ్యక్షులు పులికొండ యాదవ్ ఆధ్వర్యంలో శింగనమల నియోజకవర్గ ఐ టిడిపి అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ గౌడ్, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాలొ ంటు సోషల్ మీడియా ఎప్పటికప్పుడు వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం కారణంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మెచ్చుకుని వారి చేతుల మీదుగా ఐ టిడిపి అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్ చిరు సత్కారంచేయడం జరిగింది.

## ఎస్సీ, ఎస్టీ భూముల కోసం ఉద్యమిద్దాం

- ప్రెస్ మీట్‌లో జేఏసి అధ్యక్షుడు సాకే హరి



మాట్లాడుతున్న జేఏసి అధ్యక్షుడు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

అక్రమాలకు గురైన ఎస్సీ, ఎస్టీల భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని సాకే హరి తెలిపారు. దళిత, గిరిజనులకు చెందిన భూములు, ఇల్లు, గడ్డివాములు, దిబ్బలు, చివరకు స్మశాన వాటికలను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. న్యాయం కోసం రెవెన్యూ, పోలీస్ అధికారులు చుట్టూ కాళ్లరిగేలా తిరిగిన ప్రయోజనం లేకపోగా కబ్జా దారులకే వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న భూములకు ఆన్‌లైన్ తొలగించి వేదింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. భూ సమస్యలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. తాతల కాలం నాటి భూములను అధికార, ధనం బలముతో స్వాధీనం చేసుకుని అన్యాం చేస్తున్నారని వాపోయారు.సమావేశంలో జేఏసి నాయకులు అంకె తిప్పేస్వామి, రేకలకుంట రామాంజినేయులు, చెన్నకేశవ, పాళ్యా గణేష్ నాయక్, రామకృష్ణ, మల్లయ్య, ప్రతాప్, నారాయణస్వామి, గోపి పాల్గొన్నారు.

## శింగనమల నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తాం

- అసెంబ్లీ కన్వీనర్ డి.రవిరాజ్

గార్లదిన్నె, జూన్ 10 ప్రభాతవార్త



అసెంబ్లీ కన్వీనర్ డి.రవిరాజ్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

శింగనమల నియోజకవర్గం మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు ఆదినారాయణ అధ్యక్షతన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రవిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సూర్య, జిల్లా కార్యదర్శి రామచంద్ర, రాష్ట్ర డాక్టర్ సెల్ కో కన్వీనర్ శ్రీధర్, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిబాబు, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభు, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు. మోదీ 9 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా ఈ నెల రోజులపాటు జరిగే కార్యక్రమాలను సీనియర్ గాయకుల సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదిన అనంతపురంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, కాశీవిశ్వనాథ్, శింగనమల మండల అధ్యక్షులు ఆదినారాయణ, కిసాన్‌మోర్చ జిల్లా నాయకులు ముచ్చుకోట శివ, గార్లదిన్నె మంలడ ఉపాధ్యక్షులు పుష్పరాజ్, గోపాల్, రాజు పాల్గొన్నారు.

## ఐ టిడిపి కార్యకర్తల సేవలు అద్భుతం

- మీ భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది
- తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు




ప్రశంస పత్రం అందుకుంటున్న ఐ టిడిపి కార్యకర్తలు

శింగనమల, జూన్ 10 ప్రభాతవార్త

ఐ టిడిపి కార్యకర్తల సేవలు అద్భుతమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఐ టిడిపి కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శింగనమల మండలంలో ఐ టిడిపి నాయకుల సేవలు అద్భుతమని ఆయన అభినందించారు. శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐ టిడిపి కార్యకర్తలు బి.నవీన్‌కుమార్, అఖిల్‌లు మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొని అత్యధికంగా మెంబర్లను నమోదు చేసినందున ఇరువురికి మాస్టర్.. బ్లాస్టర్ అవార్డులను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తన చేతులమీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐ టిడిపి కార్యకర్తల భవిష్యత్తుకు నేను అండగా ఉంటానని, తెలుగుదేశం పార్టీ అందించే పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అనంతరం ఐ టిడిపి సభ్యులు నవీన్, అఖిల్ మాట్లాడుతూ.. శింగనమల మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించుటకు తమకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆ గ్రామనాయకులను అప్రమత్తం చేసి మెంబర్ షిప్‌కార్యక్రమం వేగవంతం జరిగే విధంగా సహాయ సహకారాలు అందించి ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములను చేసిన మీ చేతులు మీదుగా ఈ అవార్డు తీసుకోవడం మాకు సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మాకు అవకాశాన్ని కల్పించిన తెలుగు యువత రాష్ట్ర అధికారి ప్రతినిధి దండు శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## బస్సుల ఫిట్‌నెస్ రెన్యూవల్ తీసుకోండి

- అనంతపురం డిటిసి వీర్రాజు

అనంతపురం న్యూటౌన్, జూన్ 10 ప్రభాతవార్త

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న అన్ని పాఠశాల, కళాశాల బస్సులు వాటి ఫిట్‌నెస్‌ను రెన్యూవల్ చేయించుకోవాలని, టాక్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి జిల్లాలో గల అన్ని ప్రాంతాల్లో బడి బస్సులపై ప్రత్యే డ్రైవ్ చేపడతామని తెలియజేశారు.

## ఏపిఈ ఎపి సెట్ పరీక్ష ఫలితాలు 14న విడుదల

- విసి రంగ జనార్ధన్



అనంతపురం సిటీ, జూన్ 10 ప్రభాతవార్త

ఏపిఈ ఏపి సెట్-2023 పరీక్ష ఫలితాలు ఈ నెల 14న విడుదల చేయనున్నట్లు చైర్మన్, విసి రంగ జనార్ధన్, కన్వీనర్ శోభ బిందులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల కళాశాల ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా విజయవాడలో విడుదల చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. పరీక్ష ఫలితాలు విడుదల కార్యక్రమంలో పలువురు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నారని, వారు వివరించారు. కాగా ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 2,24,724 మంది అగ్రికల్చర్ ఫార్మసీ విభాగాలకు సంబంధించి 90,573 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు వివరించారు.

## వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు జరుగుతున్న మేలును గుర్తించండి

- ముస్లిం మత పెద్దలకు వివరించిన వైసీపీ మైనార్టీ నేతలు



మత పెద్దలకు వైసీపీ సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైసీపీ మైనార్టీ నేతలు

అనంతపురం సిటీ, జూన్ 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు జరుగుతున్న మేలును గుర్తించాలని మైనార్టీ మత పెద్దలు వైఎస్ఆర్‌సిపి మైనార్టీ నేతలు కోరారు. నగరంలోని చాందిని మసీదులో హర్‌దిల్‌మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం సైఫుల్లా బేగ్ నగర మేయర్ మహ్మద్ వసీం, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ఘనాంకాలతో సహా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మైనార్టీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇస్తున్న ప్రాధాన్యతను ముస్లిం మత పెద్దలకు వివరించారు. మైనార్టీల పక్ష పాతిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఇదే సందర్భంలో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, కార్పొరేటర్ ఇషాక్, కోఆప్షన్ సభ్యులు షంషుద్దీన్, మైనార్టీ నేతలు జావిద్, మగార్‌వలి, ఖాదర్, గఫార్, ఖాజా, హబీబుల్లా, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 10 ప్రభాతవార్త




చిన్నారికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

సినీనటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను హౌసింగ్‌బోర్డులో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ ముఖ్యఅతిథిగా మాజరై జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార క్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి జెఎల్ మురళీధర్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, అర్బన్‌బ్యాంకు వైస్‌చైర్మన్ కృష్ణకుమార్, అధ్యక్షులు మార్కెట్ శ్రీధర్, టౌన్‌బ్యాంకు డైరెక్టర్ దేరంగుల వెంకటాద్రి, చెక్కా నాగేంద్రబాబు, మణికంత, బాబు, పోతులయ్య, ఎర్రిస్వామి, వీరప్ప, అనిల్‌నాయుడు, అబ్దుల్‌అజీజ్, తదితర తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు ఉపసంహరించాలి

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 10,ప్రభాతవార్త



వి.రాంభూపాల్,
సిపిఎం జిల్లా కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం దోడ్డిదారిన విద్యుత్ చార్జీలు పెంచి వందల కోట్ల భారాన్ని వేసిందని సిపిఎం జిల్లా కమిటీ విమర్శించింది.గత సంవత్సరం 1400 కోట్ల రూపాయల భారాన్ని సర్దుబాటు చార్జీల పేరుతో వేయగా,ఈ సంవత్సరం మరో ఆరువేల కోట్ల రూపాయల భారం వేసిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. 2014 సంవత్సరం నుండి యూనిట్కు 20 పైసలు చొప్పున అదనపు భారాన్ని వేస్తున్నారు.ఒక వైపు పేరుగుతున్న ధరలతో ఇబ్బందుల్లో ఉన్న ప్రజలపై ఈ రకంగా చార్జీలు పెంచడం దారుణమన్నారు.ప్రపంచంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల విద్యుత్ చార్జీలు తగ్గుతుండగా ఆంధ్ర రాష్ట్రంలో సోలార్,గాలి మరల విద్యుత్ ఉత్పత్తి పెరుగుతుందని ఒక వైపు చెబుతూ మరోవైపు ప్రజలపై భారాలు వేయడం ఎవరికోసమని ప్రశ్నించారు.కార్పొరేట్ కంపెనీలకు విద్యుత్ రంగాన్ని అప్పగించి ఆ భారాలను ప్రజలు మోసెందుకు సన్నద్ధం చేసే అందులో భాగమే ఈ ఛార్జీల బాదుడని సిపిఎం విమర్శించింది. విద్యుత్ స్విచార్జీల విధానాన్ని రద్దు చేయాలని ట్రూ ఆఫ్ సర్ చార్జీలను ఉపసంహరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. విద్యుత్ భారాల కారణాలను ప్రజలకు వివరించేందుకు ఆది,సోమవారాల్లో జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సిపిఎం బృందాలు పర్యటనలు చేస్తాయని తెలిపారు.విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టే ఆందోళనలలో ప్రజలు పాల్గొని ప్రభుత్విన్ని నిలదీయాలని కోరారు.

## వడ్డెర్లకు పెద్ద పీట వేసింది టీడీపీనే..




మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనంతపురం అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త

వడ్డెర్లకు పెద్ద పీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ నేతలు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర మాజీ వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళీ, మాజీ కార్పొరేటర్ వడ్డే తెలుగు యువత పార్లమెంట్ ప్రతినిధి జరిపిటి పరుశురాం, ఐడిబిఐ ఉపాధ్యక్షులు మురళీలు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వడ్డెర్లకి పెద్ద పీటి వేసిన పార్టీ టీడీపీ అన్నారు. వడ్డెర్లని ఎస్టీల్లో చేర్చాలని సత్తిపాల కమిటీ వేసింది టీడీపీ అన్నారు. జీవో నెంబర్ 173ఆ రోజు జారీ చేయడం జరిగిందన్నారు. వడ్డెర్లకి మొట్టమొదటిగా ఫెడరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసి వడ్డెర్లకు అభివృద్ధి కోంస 132 కోట్లుకేటాయించి, ప్రతి సభ్యునికి లక్ష రూపాయలు సబ్సిడి అందించారన్నారు. ఆదరణ పథకం ద్వారా పనిముట్లు యంత్రాలు అందించిన చరిత్ర టీడీపీది అన్నారు. వడ్డెర్లు ఎప్పుడు ప్రమాదంతో పని చేస్తూ ఉంటారు ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం పెద్ద మనిషి ఏదైనా జరిగితే మీగత కుటుంబ సభ్యులు అందరూ దిక్కు లేని వారు అవుతారని గుర్తించి చంద్రన్న భీమా అందించారన్నారు. ఎస్టీల్లో చేర్చాలని 173 జీవో, అభివృద్ధి కోసం 132 కోట్లు విడుదల చేశారన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో

సిని నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నంతమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం రామగిరి మండల వెంకటాపురం గ్రామంలో జూనియర్ పరిటాల రవీంద్ర చేత కేక్ కట్ చేయించి స్థానికుల మధ్య బాలకృష్ణ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి పరిటాలసునీత, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జరుపుకున్నారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేస్తున్న బి.వెంకటసుబ్బయ్య

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 10 ప్రభాతవార్త

నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన వేడుకలను నీరుగంటివీధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ అభిమాని వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. జై బాలయ్య అంటూ నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో సతీష్, హరిప్రసాద్, సురేష్, కౌశిక్, వరదరాజులు, లలిత, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు



బాలకృష్ణ పుట్టిన రోజు జరుపుకుంటున్న అభిమానులు

ఆత్మకూరు జూన్ 10 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఆత్మకూరు మండల బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు పూల ఓబుళపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి పలువురు నాయకులకు, అభిమానులకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆత్మకూరులో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు.పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంను ఎంతో అభివృద్ధి చేశారని,బసవతారకం కేన్సర్ ఆసుపత్రికి ఛైర్మెన్‌గా ఉండి అనేక పేద ప్రజలకు ఉచితంగా కేన్సర్‌కు చికిత్స సేవలు చేయిస్తూ జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టిన వేడుకలు బాలకృష్ణ మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు పూల ఓబుళపతి,చికన్ వలీ,మైనార్టీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి టి,బాబా,తెదేపా నాయకులు అక్కులప్ప, రామదాసు,డి,కొట్టాల కొండా,అద్దెప్ప,భాష,చాకలి రవి,ఉమాపతి, గ్యాస్‌శీనా, మాల చంద్ర,తదితర అభిమానులు,తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## విలువలకు నిలువెత్తు రూపం బీవి రాధకృష్ణమూర్తి

- సభలో వక్తలు వెల్లడి



రాధకృష్ణమూర్తితో సన్నిహితులు, మిత్రులు

అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో

అభ్యుదయ భావాలతో చిన్ననాటి నుంచే ప్రశ్నించే అలవాటు ఉన్న వ్యక్తి బివి రాధాకృష్ణమూర్తి అని ఆయన విలువలకు ప్రతి రూపం అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. శనివారం అనంతపురంలోని పార్యరడైస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇంజినీర్‌గా, జనవిజ్ఞాన వేదిక నాయకునిగా, హేతువాద సంఘం నాయకుడిగా బివి.రాధకృష్ణమూర్తి సేవలని కొనియాడారు. 1994లో ఇంజినీరింగ్‌గా అనంతపురంలో పదవి విరమణ తరువాత రాధకృష్ణ మూర్తి సేవలని పలువురు వక్తలు ఇలా వివరించారు. గోరాతో పరిచయం, వారితో సాహచర్యం, సాన్నిహిత్యం రాధాకృష్ణమూర్తిలో శాస్త్రీయ భావాల పట్ల ఆసక్తిని కలిగించాయి. కుల-మత రహిత సమాజ నిర్మాణం కంస నిరంతరం పని చేశారు. సుజరే, డా.వెంకటరమణప్ప, అమర్‌నాథ్‌రెడ్డి, గోవిందరాజులు, పురుషోత్తం, తదితర మిత్రులతో కలిసి అనంతపురంలో 1976వ సంవతసరంలో హేతువాద సంఘాన్ని ప్రారంభించారు. మొట్టమొదటి కార్యక్రమంగా మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ ప్రంచ ప్రముఖ హేతువాది డా.అబ్రహం థామస్ కోవూరుతో అనంతపురం పట్టణంలో పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఎన్నో వ్యాసాలు రాసి వాటిని విస్తృతంగా పంపిణీ చేశారు. 1992వ సంవత్సరంలో అనంతపునరం జిల్లాలోని ఉరవకొండ గ్రామంలో ప్రజలు దెయ్యాల భారిన పడ్డారనే ప్రచారాన్ని ప్రముఖ హేతువాది ప్రేమానంద్ సహాయంతో విజయవంతంగా తిప్పికొడుతూ సమస్యకు అసలు కారణాన్ని వివరిస్తూ పెద్ద బహిరంగ సభను హేతువాద సంఘం ఆధ్వర యంలో ఏర్పాటు చేశారు.

1988వ సంవత్సరం జనవిజ్ఞాన వేదిక ఏర్పడినప్పటి నుంచి అనంతపురం జిల్లాలో చాలా విస్తృతంగా శాస్త్ర, సాంకేతిక ప్రచారం సాగిస్తున్నారు. తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి స్ఫూర్తితో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో రక్త సహాయ ఉద్యమాన్ని ప్రచారం చేశారు. రక్త సహాయ ఉద్యమం కొనసాగింపుగా నేత్రదానం, మరణానంతరం శరీర దానం పట్ల విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడిగా సేవలందించారు. రాధకృష్ణమూర్తి వృత్తి రీత్యా, ప్రవృత్తి రీత్యా ఏ పని చేసినా నిజాయితీగా, నిబద్ధతతో పని చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, స్నేహితులు, బంధువులు రాధకృష్ణమూర్తితో వారికున్న ఆత్మీయతను, స్నేహాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు మహ్మద్ మియా, రాష్ట్రప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మానవహక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, బాషా, మానవత నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, హేతువాద సంఘం నాయకులు గోవిందరాజులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు గెయానంద్ పాల్గొని మాట్లాడారు.

# జగన్ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి - ఎమ్మెల్యే



పథకాల గురించి ఎమ్మెల్యే వివరిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 10 ప్రభాతవార్త**

జగన్ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని బసినేపల్లివల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రజా పరిపాలనను కేంద్రం అభినందిస్తుంటే చంద్రబాబు అండ్ కో కడుపు మంటతో రగిలిపోతున్నారని విమరి ్శంచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఫించన్లు, ఆసరా, ఇన్‌పుట్‌సబ్సిడీ, రైతుభరోసా, విద్యాదీవెన, అమ్మఒడి, డ్వాక్రా సంఘాల కు సున్నా వడ్డీ, తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. పక్కా ప్రణాళికాబద్ధంగా జగన్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో ఎంపిపి విశాలాక్షి, తహశీల్దార్ మహబూబ్‌బాష, ఎంపిడిఓ శ్రీనివాసులు, గుంతకల్లు మున్సి పల్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, రామరంగారెడ్డి, గోపాల్‌రెడ్డి, లాలు, కృష్ణ, జగన్, రాము, కౌన్సి లర్లు శివరాం, వరదరాజులు, ఫారుక్, రమణ, సర్పంచులు గురుమస్తాన్, చితంబరి, గోపాల్, లక్ష్మీకాంతరెడ్డి, తిమ్మారెడ్డి, షఫి, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రామరంగారెడ్డి, గోపాల్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, రంగస్వామి, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నల్లచెరువు, జూన్ 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఓరువాయి గ్రామ సచివాలయ నూతన భవనంను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యేను దుశ్శాలువతో, గజమాలతో,హారతులతో ఘనగా స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించిన ఓరువాయి గ్రామ పంచాయతీ నూతన హంగులతో రూపుదిద్దుకున్న సచివాలయ శిలాఫలకను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి



నూతన సచివాలయంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కావాలంటే మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగవలసి వచ్చేద న్నారు. అయితే ఇప్పుడు ఇంటి వద్ద నుండే వాలంటీర్ ద్వారా అప్లికేషన్ పెట్టుకున్న 48 గంటలలోపు వాలంటీర్ ఇంటికి తీసుకువచ్చి లబ్దిదారులు అందజే స్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని పిలుపునిచ్చా రు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా ఒక మంచి భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ పల్లె వెంకటరెడ్డి, బండ్రేవు నరసింహారెడ్డి స్థల దాతలు కీర్తిశేషులు సూరే సూర్యనారాయణశెట్టి, కి.శే. సూరే పద్మనాభ శెట్టి, కి.శే. చిదంబరయ్య శెట్టి, కీ.శే. సూరే క్రిష్ణయ్య శెట్టి మరియు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపిలు నారాయ ణస్వామి, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు రాజశేఖర్, సర్పంచ్‌లు గంగాదేవి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి తన సుధీర్ఘ పాదయాత్రలో గమనించిన అంశాలను పరిగణలోకి తీసుకొని అధికారం లోకి వచ్చినవెంటనే పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా గ్రామ, వార్డు, సచివాలయ వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నూతన సచివాలయంను ఉండేవిధంగా సచివాలయంను ఏర్పాటు చేశారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు సులభమైన, అనుకూలంగా ప్రజలకు అందుబాటులో చేరవేయుటకు నిరి ్మంచబడ్డా యని, ప్రజలు కేవలం కులదృవీకరణ పత్రం, ఆదాయ దృవీకరణ పత్రం

# మునిరంజన్ డీజిల్ సేల్స్, సర్వీస్ కంపెనీ ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

## - ఎంపికైన 16 మంది పివికెకె విద్యార్థులు



ప్లేస్‌మెంట్ పొందిన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

**అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక రుద్రం పేట వద్ద గల పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన మనిరంజన్ డీజిల్ సేల్స్ అండ్ సర్వీస్ కంపెనీ ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 16మంది ఈసిఈ, ఈఈఈ మెకానికల్ విభాగానికి సంబంధించిన పివికెకె ఐటి పాలిటెక్నిక్ విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జి.యస్.యస్ వైభవ్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు 6నెలలపాటు ట్రెనింగ్ ఉంటుందని, ట్రైనింగ్ పూర్తి చేసిన వాళ్లకి టెక్నికల్ ఇంజినీర్లుగా కంపెనీ నియమిస్తుందని తెలియజేశారు. వీళ్లకి సంవత్సరానికి 2.16లక్షల వేతనం ఉంటుందని, వీరు బెంగుళూరులో జాబ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.పల్లె వెంకటకృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. కేవలం మా కళాశాలలో బిటెక్ విద్యార్థులకే కాకుండా పాలిటెక్నిక్ విద్యార్థులకు కూడా ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నామని ఈ సంవత్సరం ఇది నాల్గవ కంపెనీ అని, మ ఉందు ముందుకు కూడా మరిన్ని కంపెనీలు కూడా రాబోతున్నాయని తెలియజేశారు. అలాగే సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ భానుకిరణ్, బాబా, సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మడకశిర వైకాపా ఎంఎల్‌ఏ అభ్యర్థి మార్పు ఖాయం అంటున్న వైకాపా అసమ్మతి నాయకులు

## - పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలో ప్రత్యేక సమావేశం



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యాలయంలో వైకాపా నాయకులు

**గుడిబండ, జూన్ 10 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలోని వైకాపా అసమ్మతి నాయకులను, వైకాపా జిల్లా ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తరుపతి క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడినట్లు సమాచారం. మడకశిర వైకాపా నాయకులు మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, జిబి శివకుమార్, వాగేష్ కరుణాకర్‌గౌడ్; రాయుడు, ఎల్కె నరసింహప్ప తదితర వైకాపా సీనియర్ నాయకులతో తిరుపతిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మడకశిర నియోజకవర్గ పార్టీ స్థితిగతులపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి తీరుతో మడకశిర నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పెద్దిరెడ్డి స్పందిస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే కథ ముగిసిందని ఆయన గురించి ఎక్కువగా ఆలోచించకుండా మీ పని మీరు చూసుకోండని, అ లాగే వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపినట్లు సమాచారం. ఈ అభయంతో అసమ్మతి నాయకుల్లో జోష్ వచ్చినట్లైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి అసమ్మతి నాయకుల ఆశ నెరవేరుతుందా సిట్టింగ్ ఎ మ్మెల్యే అభ్యర్థిని మారుస్తారా లేదా వేచి చూడాల్సి ందే.

# నేమకల్లు ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు



నేమకల్లు ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**బొమ్మనహాళ్, జూన్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నేమకల్లు ఆంజినేయ స్వామి ఆలయంలో శనివారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 1500 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపార. అనంతరం 101 టెంకాయలు కొట్టారు. జనవరి 27వ తేది యువగళం పాదయాత్ర రాయలసీమలో ప్రారంభించి 1500 కిలోమీటర్లు పూర్తి అయి మరో రెండురోజుల్లో గుంటూరు జిల్లాకు అడుగు పెడుతున్న సందర్భంగా రాయలసీమలో దిగ్విజయంగాపూర్తి అయిన నేపథ్యంలో పూజలు నిర్వహించినట్లుకాలవ శ్రీనివాసులు తెలిపారు. యువగళం పాదయాత్రకు విశేష స్పందన వచ్చిందని వైసీపీలో వణుకు పుట్టిందని రాబోవు ఎన్నికల్లో విజయం తథ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొత్తపల్లి మల్లికార్జున, మాజీ డైరెక్టర్ మహేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు అప్పారావు, పయ్యావుల అనిల్, కొల్లాపురం బాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, పయ్యావుల మోహన్, మాజీ సర్పంచు బెల్లి హనుమంతరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు నవీన్, మజ్జిగ నాగరాజు, సంగప్ప, సైకిల్ షాపు హనుమంతు, గాలి బసప్ప, సోమనాథ్‌గౌడ్, వారితోపాటు టీడీపీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 10 ప్రభాతవార్త బ్యూరో**

సిని నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నంతమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం రామగిరి మండల వెంకటాపురం గ్రామంలో జూనియర్ పరిటాల రవీంద్ర చేత కేక్ కట్ చేయించి స్థానికుల మధ్య బాలకృష్ణ జన్మదిన వేడుకలను మాజీ మంత్రి పరిటాలసునీత, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జరుపుకున్నారు.

# రాచరిక వైభవం గుర్తు చేసేలా పెనుకొండ అభివృద్ధి

## - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ





శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సబ్ కలెక్టర్ , కొండ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**పెనుకొండ, జూన్ 10 ప్రభాతవార్త**



కొండపైకి బైకు ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే

రాచరిక వైభవం గుర్తు చేసేలా పెనుకొండను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. శనివారం పెనుకొండ కొండ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మంగమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమలో విజయనగర సామ్రాజ్య వేసవి విడిది రాజధాని పెనుకొండ కొండపైన విజయనగర రాజుల చరిత్రను చాటి చెప్పే ఎన్నో పురాతన కట్టడాలున్నాయన్నారు. అందులో ఒకటైన ఘనగిరి, శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయంకు గతంలో మెట్ల దారి, చూట్లదారిలో కాలినడక వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవన్నారు. దేవాలయంకు వెళ్లే రహదారిపైన ప్రత్యేక దృష్టి పెట్టి రూ.14 కోట్లతో 6 కిలోమీటర్లు కొండపైకి రహదారి పూర్తి చేయించామన్నారు. సామ్రాజ్యంలో ఒకటైన పెనుకొండ వైభవం గుర్తు చేసేలా ఘనగిరి శ్రీ లక్ష్మినర సింహస్వామి దేవాలయం అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని, పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బెంగుళూరులోని ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్ నెస్) చారిటీస్‌కు అప్పగించిందని ఆయన వివరించారు. త్వరలోనే దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలోసబ్ కలెక్టర్ కార్తిక్, ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, ఎంపిటిసిలు, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, కన్వీనర్లు నాగలూరు బాబు, బోయ నరసింహులు, కౌన్సిలర్లు తైయుబ్, రఘునాథరెడ్డి, బోయబాబు, శ్రీరాములు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, సింగిల్ విండో సభ్యులు, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, పెనుకొండ సచివాలయం కన్వీనర్లు, వాలెంటీర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ కం చెక్ డ్యాం పనులు పరిశీలించిన ఎంఎల్‌ఏ

**బత్తలపల్లి, జూన్ 10 ప్రభాతవార్త**

మండలంలోని సంఘమేశ్వరక్షేత్రం వద్ద చిత్రావతి నదిపై ఆర్డీటి సహకారంతో నిర్మిస్తున్నన రోడ్ కం చెక్‌డ్యాం పనులను ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరిశీలించారు. శనివారం సంఘమేశ్వరక్షేత్రం వద్దకు వచ్చిన ఆయన ఆర్డీటి సహకారంతో రూ. 1.80కోట్లతో నిర్మిస్తుండగా పనుల పురోగతిని పరిశీలించారు. పనులు శరవేగంగా జరుగుతుడడం పట్ల ఎంఎల్‌ఏ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ చెక్‌డ్యాం పూర్తయితే ఏడు, ఎనిమిది గ్రామాలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు భూగర్భజలాలు పెరిగే అవకాశం వుంటుంది. అంతేకాక చెన్నరాయపట్నం గ్రామానికి చెందిన 200ఎకరాలు సాగులోకి తేవడానికి దారి ఏర్పడుతుంది. ఈ చెక్ డ్యాం నుండి ఉప్పర్లపల్లి చెరువుకు ఫీడర్ చానల్ ఏర్పాటు చేయించాలని మండల కన్వీనర్ బయపరెడ్డికి ఎంఎల్‌ఏ సూచించారు. ఉప్పర్లపల్లి చెరువు కింద వున్న 400ల ఎకరాలు ఈ చెక్‌డ్యాం ద్వారా ఫీడర్ చానల్ ఏర్పాటుతో పంటలు సాగుచేసుకునే అవకాశం వుంది. ఎంఎల్‌ఏ వెంట ఎంపిపి బగ్గిరి త్రివేణి, సత్యనారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఈశ్వరయ్య, సంద్రా రామక్రిష్ణ, లింగమయ్య, మునసప్ప, నారాయణస్వామి తదితరులు వున్నారు.



చెక్‌డ్యాం పనులను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరడ్డి

# అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం

## - గడపగడపలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి



ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**కదిరి, జూన్ 10 ప్రభాతవార్త**

అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీధుల్లోకి ప్రవేశించగానే ప్రజలు ఘన స్వాగతం పలికి మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు. అక్కడి ప్రజలు సమస్యలు విన్నవించగా పరిష్కరమయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..

## - కేంద్ర మంత్రులు కలవకుండా రోడ్డు ఎలా తెచ్చారు - వంకర టింకర రోడ్లకు బాధ్యులు ఎవరు

## - సమాధానం చెప్పు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి - మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి



మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

**అనంతపురం అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త**

నగరంలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే అనంత వెంక టరామిరెడ్డికి సవాలు విసిరారు. శనివారం అనంతపురం అర్బన్ తేదేపా కార్యాయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంపిగా ఉన్నప్పుడు ఎప్పుడైనా అనంతపురం అభివృద్ధికి కృషి చేశావా.. కేంద్ర మంత్రు లు ఎవరిని కలగకుండా నగరానికి రోడ్లుఎలా తెచ్చావు. ముఖ్యమంత్రి కలిసి తెచ్చాదని చెబుతున్నావు. నను గతంలో కేంద్ర, మంత్రిని కలిసి సుభాష్ రోడ్డు గుత్తి రోడ్డుకు నిధులు కేటాయించా లని, అడిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను మీడియాకు అందించారు. శాసనసభలో మాట్లాడిన అంశాల కాపీలను అందించా రు. నగరంలో అభివృద్ధి జరిగిందంటే నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి మాత్రమేనని, ఈ నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో, ఎమ్మెల్యేగా నగరాభివృద్ధికి పాటుపడింది ఏమీ లేదన్నారు. సూర్యనగర్ రోడ్డు 2014లో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత, వేయించానని, అలాగే ఎన్టీఆర్ మార్గ్, హౌసింగ్ బోర్డ్ రోడ్డు, రాంనగర్ 80 ఫీట్ రోడ్, తాను వేయించినవే అన్నారు. సుభాష్‌రోడ్డు వంకర టింకరగా, కొన్ని చోట్ల వెడల్పు తక్కువగా కొన్ని చోట్ల ఎక్కువగా, మీకు ఎలా కావలసి వస్తే అలా వేయించారని, రోడ్లు వేస్తే నిష్పక్షపాతంగా వేయాలన్నారు. నగరంలో ఓపెన్ జిమ్ములు, శిల్పారామం, పీస్ మెమోరియల్ హాల్, డ్వాక్రా మహిళల కోసం కమ్యునిటీ హాల్‌లు, రుద్రంపేటలో స్కూల్,రాజీవ్ కాలనీ బ్రిడ్జి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సెంట్రల్ యూనివర్సిటీ, 6వేల టిడ్కో ఇల్లు, రాజీవ్‌కాలనీ ప్రజలకు వేల పట్టాలు, మరాఠీ కాలనీ, నగరానికి 20 సంవత్సరాలపాటు నీటి ఎద్దడి రాకుండా నీటి సౌకర్యం కల్పించామన్నారు. నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది తాము చేసిన అభివృద్ధి మాత్రమే అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు కోసం కృషి చేశానని, అనేక పర్యయాలు ఈ అంశంపై శాసనసభలో మాట్లాడి తేవడానికి ప్రయత్నం చేశానన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు కచ్చితంగా తీసుకొస్తామన్నారు. తాము చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని, ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సవాల్ విసిరారు.

# అనంతపురం క్రికెట్ లీగ్ పోటీలు

**అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 10,ప్రభాతవార్త:**





ఫైనల్‌కు చేరిన జట్లు

అనంతపురం ఆర్డీటి మైదానం నందు జరుగుతున్న క్రికెట్ పోటిలలో కోగాటం వారియర్స్ మరియు అనంత రైజింగ్ స్టార్స్ జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి.జూన్ 13వ తేదిన ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.శనివారం జరిగిన మ్యాచ్‌లు. శరవణ స్లగ్గర్స్ మరియు కోగాటం వారియర్స్ మద్య మ్యాచ్ ఉదయం జరిగింది. టాస్ గెలచి శరవణ స్లగ్గర్స్ తోలుత బోలింగ్ ఎంచుకున్నారు. కోగాటం వారియర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేశారు.బ్యాట్స్‌మన్ బి.ఎస్.వినయ్ కుమార్ 29 బంతుల్లో 52 పరుగులుహె.కె.వీరారెడ్డి 37 బంతుల్లో 42 పరుగులు,బి.యోగానంద 22 పరుగులు చేశాడు. శరవణ స్లగ్గర్స్ బౌలర్లు.జి.మల్లికార్జున 2/24, శరవణ స్లగ్గర్స్ 17 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేశారు.బ్యాట్స్‌మెన్ ఖాదర్ వలి 17 బంతుల్లో 32 పరుగులు.బౌలర్లు కె.సాయి కుమార్ 3/20, జగన్మోహన్‌రెడ్డి 2/10,బి.ఎస్.వినయ్ కుమార్ 2/20 వికెట్లు తీశారు. కొగాటం వారియర్స్ 65 పరుగుల తేడాతో విజయం సాధించింది.బి.ఎస్. వినయ్ కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఆవార్డును వెంరటేష్ మాజీ క్రికెటర్ ప్రదానం చేశారు.మధ్యహ్నం అనంత రైజింగ్ స్టార్స్ మరియు స్పార్టాన్స్ జట్ల మద్య మ్యాచ్ జరిగింది. అనంత రైజింగ్ స్టార్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 146 పరుగుల చేశారు.బ్యాట్స్‌మన్ పి.అర్జున్ టెండూల్కర్ 51 బంతుల్లో 73 పరుగులు నాటౌట్,సి.విఘ్నేష్ దినకర్ 20 పరుగులు,భాను ప్రకాష్ 22 పరుగులు నాటౌట్ చేశారు. బౌలర్లు హర్షవర్ధన్ 2/18,ప్రశాంత్ రెడ్డి 2/23. స్పార్టాన్స్ 19.3 ఓవర్లలో 10 వికెట్ల నష్టపోయి 136 పరుగు సాధిం చారు. బ్యాట్స్‌మెన్ టి.మహేందర్ రెడ్డి 29 బంతుల్లో 34 పరుగుల, కె.ప్రశాంత్ 12 బంతుల్లో 28 పరుగులుడి.సాయి ప్రణీత్ 29 పరుగులు చేశారు.బౌలర్లు ఎం.కె.లోహిత్ సాయి కిషోర్ 2/7,ఎస్.ఎం.డి.కమిల్ 2/45,ప్రమోద్ 2/27. అనంత రైజింగ్ స్టార్స్10 పరుగుల తేడాతో విజయం సాధించారు.మ్యాన్ ఆఫ్‌ది మ్యాఛ్ ఆవార్డును అర్జున్ టెండూల్కర్‌కు పి.గిరినాథరెడ్డి రంజి ట్రోఫి ప్లేయర్ అందించారు.డాక్టర్ సుప్రజా చౌదరి హెల్త్ కార్డులను అర్జున్ టెండూల్కర్,భాను ప్రకాష్,లోహిత్ సాయి కిషోర్,విఘ్నేష్, దినకర్‌లకు అందించారు.కోచ్‌లు కె.ఎస్.షహాబు ద్దీన్,శర్మస్ వలి, వారి నాధ్ రెడ్డి, నరేష్, ప్రవీణ్, భాను ప్రకాష్,షోయబ్,భార్గవ్,దాదా ఖలందర్ ఎస్ అండ్‌సి బొమ్మన్న,ఆర్ కుమార్ తిలకించి ఎర్పాట్లు చేశారు.





మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డులను అందిస్తున్న దృశ్యం